ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.09.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో వరద తీవ్రతకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. బాధితులను ముఖ్యమంత్రి పరామర్శించనున్నారు.

2. వరద విలయాన్ని జాతీయ విపత్తుగా భావించి తెలంగాణకు 2 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

3. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈరోజు ఉదయం ఆకస్మికంగా గాంధీ ఆసుపత్రిని సందర్శించి , సీజనల్ వ్యాధుల కట్టడికి తీసుకుంటున్న చర్యల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

4. రాష్ట్రంలో ఈరోజు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆయా జిల్లాల అధికారులను ఆదేశించారు.

CM - KHAMMAM

ఆక్రమ కట్టడాల వల్లే ఖమ్మం పట్టణం వరద ముంపుకు గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామని చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిందన్నారు. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని వివరించారు. ఖమ్మంలో ఈరోజు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆక్రమణలపై హరీశ్ రావు స్పందించాలని వ్యాఖ్యానించారు. ఆక్రమించిన స్థలంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆస్పత్రి కట్టారని తెలిపారు.

MSL

**CM VISIT**

కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరద తీవ్రతకు దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన పరిశీలిస్తారు. బాధితుల ఇళ్లను సందర్శించి , పరామర్శించనున్నారు. జిల్లాలో పలు చెరువులు తెగిపోవడంతో పాటు రైల్వే ట్రాక్ ధ్వసం కావడంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా లో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల వల్ల సుమారు 5 వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం జరిగిందని తెలిపారు.

(PN)

**హైదరాబాద్ -జంట జలాశయాలు:**

హైదరాబాద్ జంట జలాశయాలు- హిమాయత్ సాగర్ , ఉస్మాన్ సాగర్ లు దాదాపు నిండుతున్నందున పొంగి పొర్లి దిగువ ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ

ఉదయం ఆయన జంట జలాశయాలను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హిమాయత్ సాగర్ లోకి మరో 5 వేల క్యూసెక్కుల నీరు చేరితే పూర్తిగా నిండుతుందని చెప్పారు. అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని చెప్పారు. వరద నష్టాలు 5 వేల కోట్ల రూపాయిల పైగా ఉందని, జాతీయ విపత్తుగా భావించి 2 వేల కోట్ల రూపాయిల తక్షణ సాయం అందించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు.

(MSL)

**DAMODARA RAJANARASIHMA**

సీజనల్ వ్యాధుల కట్టడికి తీసుకుంటున్న చర్యలు , అందిస్తున్న చికిత్స గురించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాంధీ ఆసుపత్రిని మంత్రి ఈ ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డెంగి , మలేరియా, చికన్ గునియా లాంటి వ్యాధులకు చికిత్స తీసుకుంటున్న రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో విధుల్లో ఉన్న డాక్టర్లు , నర్సులు, టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది వివరాలను గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి వివరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి కూడా మంత్రి పర్యటనలో ఉన్నారు.

(MSL)

**SRIDHARBABU - NIRMAL**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే కడెం ప్రాజెక్టు పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ , ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు తో కలిసి మంత్రి నిన్న సాయంత్రం కడెం ప్రాజెక్టు ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత ప్రభుత్వం కడెం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వం నిధులు విడుదల చేసి ప్రాజెక్టును కాపాడమని వివరించారు. కడెం గేట్లకు మరమ్మత్తులు చేసి ప్రాజెక్టును

కాపాడడంతో ఈ ప్రాంతంలోని 8 గ్రామాల ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. వర్షాలకు కొట్టుకుపోయిన రహదారులకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించామన్నారు.

(PTC)

**BJP:**

వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు సహాయ చర్యలు కొనసాగించాలని పార్టీ శ్రేణులకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. బాధితులను ఆదుకోవడం, సహాయం అందించడంలో పార్టీ నేతలు , కార్యకర్తలు మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు. అందుబాటులో ఉన్న ముఖ్య నేతలతో ఆయన హైదరాబాద్ లో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాలు , వరదలతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

(MSL)

**SAMPOORNATA ABHYAAN ASPIRATIONAL DISTRICT - NARAYANAPETA - NARVA**

సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలో అంగన్వాడీ కేంద్రంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టిక ఆహారం , ఆరోగ్య సంరక్షణ సేవలతో పాటు పిల్లల సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయ ఆకాశవాణి ప్రతినిధికి తెలిపారు.

(సౌండ్ బైట్ : నారాయణపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి)

పిటిసి, వనపర్తి

**SANGAREDDY PTC**

సంగారెడ్డి జిల్లాలో వర్షాలు , వరదల వల్ల జరిగిన నష్టం , సహాయక చర్యలపై జిల్లాస్థాయి అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిన్న రాత్రి కలెక్టరేట్ లో సమీక్షించారు. చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాలలో రహదారులు , పంటల నష్టం పై నివేదికలు అందజేయాలని మంత్రి ఆదేశించారు.

(PTC)

**SCHOOLS CLOSE**

తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో ఈరోజు అన్ని ప్రభుత్వ , ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ నాలుగు జిల్లాల్లో ఈరోజు కూడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ముందస్తు చర్యగా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

(PTC,s)

**BHADRADRI KOTHAGUDEM**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వర్షాలు కాస్త తెరపి ఇవ్వడంతో కిన్నెరసాని , తాలిపేరు ప్రాజెక్టుల్లో వరద నీరు క్రమంగా తగ్గుతుం ది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం కూడా తగ్గింది. ఈరోజు మళ్ళీ గోదావరికి వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున మరో రెండు రోజులు లోతట్టు ప్రాంతాల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

(PTC)

**TS EMPLOYEES JAC**

వరద బాధితుల కోసం ఒక రోజు మూలవేతనం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ వెల్లడించింది. ఉగ్యోగులు , గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఒక రోజు మూల వేతనం సెప్టెంబర్ నెల జీతం నుండి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామని ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్ , సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తం వంద కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.

(MSL)

**RAINS**

రాష్ట్రంలోని 11 జిల్లాల్లో ఈరోజు కూడా భారీ వర్షాలు కురి సే అవకాశ ముండడంతో , కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ఆదిలాబాద్ , నిర్మల్, నిజామాబాద్ , జగిత్యాల , సిద్దిపేట, సంగారెడ్డి , పెద్దపల్లి, కామారెడ్డి , ఆసిఫాబాద్ , మెదక్, మేడ్చల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిందని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో ఆస్తి , ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా 173 మండలాల్లో భారీ వర్షాలు కురిశాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మూడు మండలాల్లో 20 సెం.మీ.కు పైగా వర్షం కురవగా , 35 మండలాల్లో 11 నుండి 20 సెం.మీ. , 135 మండలాల్లో 6 నుండి 11 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది.

(PN)

**LOW PRESSURE**

ఈనెల 5న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. 6వ తేదీన అది వాయుగుండంగా మారుతుదని అంచనా వేసింది. దీని ప్రభావంతో ఈనెల 6 , 7 తేదీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు కురుస్తాయని తెలిపింది. అల్పపీడన ప్రభావంపై ఈ రోజు మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలియచేసింది.

(PN)

**TRAINS CANCELLATION**

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు , వరదల కారణంగా ఈ రోజు మరో 28 రైళ్లను రద్దు చేయగా , కొన్నింటిని దారి మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలియచేశారు. వర్షాల కారణంగా నిన్న 496 రైళ్లు రద్దు కాగా.. 152 సర్వీసులను దారి మళ్లించామని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా అనేక ప్రాంతాల్లో రైల్వే లైన్లు పాడయ్యాయని, పలుచోట్ల రైలు పట్టాలపై వరదనీరు ప్రవహించడంతో ట్రాక్‌లు దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే వందలాది రైళ్లు రద్దయ్యాయని తెలిపారు.

పిటిసి , హైదరాబాద్